ప్రజాశక్తి

Vol. 2, no. 111

(Apr. 26, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 111

(Apr. 26, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 26—4—47 శనివారం [సంచిక 111

దక్షిణాఫ్రికా భారతీయ ప్రతినిధుల రాక

బెజవాడలో 26 న సభ

బెజవాడ, ఏప్రిల్ 25

దక్షిణాఫ్రికా భారతీయ ప్రతినిధులు డాక్టరు ధాదూ, డాక్టరు నాయకర్ బెజవాడలో 26 సాయంత్రం 6 గంటలకు అన్సారీపార్కులో ఉపన్యసిస్తారు. సభకు మాజీ పురపాలక సంఘాధ్యక్షులు వి. రాజగోపాలాచారిగారు అధ్యక్షత వహిస్తారు.

భాగవతార్ కృష్ణన్ విడుదల

మద్రాసు, ఏప్రియల్ 25

లక్ష్మీకాంతం ఖూనీకేసులో యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్ష విధించబడిన త్యాగరాజ భాగవతార్, కృష్ణన్‌లపై అప్పీలు హైకోర్టులో పునర్విచారణ జరిగింది. వారిద్దరిని విడుదలచేస్తూ న్యాయమూర్తులు తీర్పు చెప్పారు.

సరిహద్దు మంత్రివర్గాన్ని పడగొట్టాలని లీగ్‌తహతహ

వైస్రాయి న్యాయం కలిగిస్తాడని జిన్నా

93 సెక్షన్ ఏర్పడాలని ఫిరోజ్‌ఖాన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

లీగు అధ్యక్షుడు జనాబ్ జిన్నా సరిహద్దు రాష్ట్ర పరిస్థితి విషయమై వైస్రాయిని కలుసుకొని ఈ క్రింది ప్రకటన చేశారు:

"నేను వైస్రాయిని రెండుసార్లు కలుసుకున్నాను. అందుకు ఫలితంగా సరిహద్దురాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది అంశాలను ప్రకటన చేసింది: (1) పరిస్థితులు అవకాశం కలిగిస్తూనే రాజకీయ ఖైదీలందరిని బేషరతుగా వదిలిపెడతాము. (2) రాజకీయ భావాలను స్వేచ్ఛగా ప్రకటించుకోవచ్చును. శాంతియుతమైన సభలలో జోక్యము తీసుకోము. కాని ఊరేగింపులు, పికెటింగుమట్టుకు పరిస్థితి శాంతిపడేవరకు అమోదించము."

వైస్రాయి సరిహద్దు వెళతాడు

"ఆ ప్రభుత్వ ప్రకటనతర్వాత వైస్రాయి [illegible] సరిహద్దు రాష్ట్రంలో ఏర్పడిన విషమపరిస్థితిని గూర్చి ప్రత్యేకంగా నాతో సంప్రతించాడు. ఆయన కాలముఖ్యమైన పనులున్నప్పటికీ వాటినిఆపివేసి వచ్చే సోమవారం సరిహద్దు రాష్ట్రానికి వెళ్ళ నిశ్చయించుకున్నాడు. ఆ రాష్ట్ర పరిస్థితిని స్వయంగా పరిశీలించి, రాష్ట్రనాయకులతో సంప్రతించాలని వైస్రాయి ఆతురత చూపుతున్నట్లు ఆయన ప్రయాణం స్పష్టపరుస్తున్నది. ఆ రాష్ట్రంలోని విషమ పరిస్థితికి మూలకారణాలను తొలగించాలని ఆయన చూస్తున్నారు.

"ఆయనతో నేను సంప్రతించిన విషయాలనుబట్టి వైస్రాయి న్యాయంగా పనిచేయగలడని తలుస్తున్నాను. ఈ పరిస్థితులనుబట్టి శాంతిభద్రతలను కాపాడవలసిందని, పరిస్థితిని అర్థం చేసుకునేందుకు వైస్రాయికి అవకాశం పూర్తిగా యివ్వవలసిందని ముస్లిములకు, ముఖ్యంగా ముస్లింలీగర్లకు విజ్ఞప్తి చేస్తున్నాను.

"అబ్దుర్ రబ్ నిష్తార్ ఆ రాష్ట్రానికి అప్పుడే వెళ్ళినందుకు సంతోషిస్తున్నాను. ఆయన ప్రచారము పరిగావడిని పాయపడగలదని విశ్వసిస్తున్నాను."

ఫిరోజ్‌ఖాన్‌నూన్ ప్రకటన

పెషావర్, ఏప్రియల్ 24

లీగునాయకుడు ఫిరోజ్‌ఖాన్‌నూన్ ఇస్లామియా కళాశాలలో ఉపన్యసిస్తూ ఇలా అన్నాడు.

"సరిహద్దు కాంగ్రెస్ మంత్రివర్గం ఒకటి రెండు వారాలు ఉంటుంది. తర్వాత ప్రజాభిప్రాయం తీసుకోకతప్పదు.

"ఈ ప్రజాతంత్రయుగంలో జిల్లా టిమర్‌గావ్, గాలిధార్లతో ఏ మంత్రివర్గం కాని అధికారంలో ఉండలేదు, ముస్లిములకూ, ఇస్లాంకూ ప్రమాదకర శత్రువైన సంస్థ (కాంగ్రెస్)నుండి వచ్చే డబ్బుతో ఈమంత్రివర్గం నిలబడలేదు. ఈ మంత్రివర్గం పతనం కాబోతుంది, తిరిగి అది తలయెత్తలేదు, రాబోయే పాలన కాంగ్రెసువారు సాగనీలేరు.

"ఇంకొకసారి ఎన్నికలు జరగనున్నవి. అందులో పఠానులు పాకిస్థాన్‌కు అనుకూలంగా తమ అభిప్రాయాన్ని ప్రకటిస్తారు. మేము కోరుతున్నది కొత్త యెన్నికలు కాదు. స్వేచ్ఛగా ఎన్నికలు సాగాలి. అలా జరగపోయి, 93 సెక్షను (గవర్నర్ పాలన) పరిపాలన ఏర్పడాలి."

"తాము కోరుతున్న స్వతంత్రాన్ని ముస్లిములకు కూడ ఇచ్చేందుకు హిందూ నాయకులు అంగీకరిస్తే రేపే భారతదేశం స్వతంత్ర మవుతుంది. ముస్లిములకు తెలియకుండా హిందూరాజ్యం ఏర్పడ వీలులేదు. పాకిస్తాన్ ఏర్పడితీరాలి. అప్పుడే ముస్లింలు స్వేచ్ఛగల జాతిగా జీవించగలుగుతారు."

ఫిరోజ్‌ఖాన్‌నూన్ ఈరోజు గవర్నరు వెండుకుషెళ్ళారు. అబ్దుల్‌రబ్‌నిష్తార్ వైరులోని లీగునాయకులతో సంప్రతించారు.

మలతకదుల్ల కోటా తీసుకొన నిర్ణయం

మద్రాసు అసెంబ్లీలో భక్తవత్సలం ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 24

నేడు మద్రాసు అసెంబ్లీలో ప్లానింగ్‌శాఖ మంత్రి భక్తవత్సలం రాష్ట్రానికి రావలసిన మరతకదుల్ల కోటాను తీసుకొనడానికే ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటిస్తూ యిలా చెప్పారు:

"మద్రాసు రాష్ట్రంలో బట్టలపరిశ్రమ బాగా వెనకబడి వుంది. ఆ కారణంచేత యుద్ధానంతర పరిశ్రమాభివృద్ధి ప్రణాళికలను తయారుచేయడంలో కేంద్ర ప్రభుత్వం మద్రాసు రాష్ట్ర ప్రభుత్వంయొక్క సిఫార్సులను కూడా తీసుకొని 1946 లో మన రాష్ట్రానికి 8 లక్షల 62 వేల మరతకదుల్ల కోటాను నిర్ణయించింది. ఈ స్కీము ప్రకారం ఇప్పుడు పనిచేస్తూన్న మిల్లులలో 9 ని పెంచడానికి, మరి 25 కొత్త మిల్లులను ప్రారంభించడానికి అనుమతు లివ్వబడినాయి. ఆయా ఏర్పాట్లు కూడా జరిగిపోసాగాయి.

"ఈస్థితిలో మద్రాసులో ఏర్పడిన మంత్రివర్గం ఖాదీ ఉద్యమంయొక్క అభివృద్ధి కొరకై మిల్లులపోటీని రద్దుచేయాలనే అభిప్రాయంతో మరతకదుల్లకోటాను వదులుకొవాలని నిర్ణయించింది. కాని కేంద్ర ప్రభుత్వము ఆ నిర్ణయాన్ని అమోదించలేదు. మిల్లుల స్థాపనకు ఇచ్చిన లైసెన్సులు విరాకరించి తిగువు వదిలవలేదని స్పష్టపరిచారు. ఈ సమాధానానికి వెనకటి మంత్రివర్గం ఆలోచించిండేగాని ఒక నిర్ణయానికి రాలేదు.

"మేము ఈ విషయంలో కోటాను తీసుకొవాలనే నిర్ణయించాం. అంతమాత్రంచేత ఖాదీ ప్రణాళికను మేం వదలిపెడతామనికాదు. ఇంతవరకు ప్రారంభించిన స్కీములలో అవని మరింత చురుకుగా జరిగేటందుకు ప్రయత్నాలు చేస్తాం. వెనకటి మంత్రివర్గం రాష్ట్రంలోని మిల్లులలోని పాత కదుళ్ళస్థానే కొత్తవి అమర్చడానికి మరకదుళ్ళను దిగుమతి చేయడానికి అంగీకరించినట్లే మేము మనరాష్ట్రానికి ఇదివరకే కేటాయించిన మరకదుళ్ళకోటాను అంగీకరించడానికి నిర్ణయించాము."

మాప్లాస్తాన్ కావాలట

మదరాసు లీగుపార్టీ తీర్మానం

మదరాసు, ఏప్రిల్ 24

మాప్లాస్తాన్ ఏర్పరచాలని ఒక తీర్మానాన్ని మదరాసు అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు లీగు అసెంబ్లీపార్టీ నిర్ణయించింది. పార్టీనాయకుడు వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఈక్రింది తీర్మానం ప్రవేశపెడతారు.

"పశ్చిమ సముద్రతీరం, అక్కడి ద్వీపాలలో మాప్లాలు అధికసంఖ్యాకులుగా ఉన్నారు. ఆ ప్రాంతాలలో ఒక ప్రత్యేకరాజ్యాన్ని ఏర్పరచడానికి బ్రిటిష్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ఈ అంశాన్ని మదరాసు ప్రభుత్వం బ్రిటిషు ప్రభుత్వానికి తెలియజేయవలెనని ఈసభవారు సిఫారసు చేస్తున్నారు."

పాకిస్తానేమో తప్పదట

బ్రిటిష్ పత్రిక న్యూస్టేట్స్‌మన్ వ్యాఖ్య

లండన్, ఏప్రిల్ 24

బ్రిటిష్ పత్రిక న్యూస్టేట్స్‌మన్ అండ్ నేషన్, పాకిస్తాన్ గూర్చి ఇలా వ్రాసింది.

"ఇంతవరకు వైస్రాయి కాంగ్రెస్ లీగు సమాధానానికి పాతవైస్రాయికన్నా ఎక్కువేమీ చేయలేక పోయ్యాడు. వాస్తవిక పరిస్థితులను వారికి స్పష్టపరచగలిగినట్టు మాత్రమే తెలుస్తున్నది. 1948 జూన్ నాటికి ఏదోఒకరకమైన పాకిస్తాన్ ఇవ్వక తప్పదని కాంగ్రెస్ గ్రహించింది.

"దీనానుబట్టి వారికి వచ్చేంతకంటే ఎక్కువ అడిగితే, లీగు పాకిస్తాన్ తీసుకోవచ్చునని పండిత నెహ్రూ మోటుగా చెప్పివేశాడు. అంటే పంజాబు, బెంగాలు విభజన తప్పదు. కలకత్తా ముస్లిములకు రాదు. ముస్లిం అధిక సంఖ్యాక ప్రాంతాలకన్నా ఎక్కువప్రాంతం ఇవ్వములనేది న్యాయమైన పద్ధతి కాబట్టి నెహ్రూప్రతిపాదన సబబైనది. ఈ ప్రతిపాదనపై జిన్నా ఇప్పుడేదో తన అభిప్రాయం చెప్పాలి. కాని హిందువులు ఎన్నికలమీనుంది ఉన్నారనే పాకిస్తాన్ సమృద్ధిగా న్యూడాలి కాబట్టి హిందువులకు ఇష్టంలేకపోయినా ఆ ప్రాంతములు తమకు కావాలని జిన్నా కోరవచ్చు.

బ్రిటిషు ప్రణాళికే ఒప్పుకోవాలట

"కాని ఈ విశాల పాకిస్తాన్‌కు బ్రిటిష్ మార్గాలుంటాయి. చిన్న పాకిస్తాన్‌ను అంగీకరించాలి. లేదా అఖిలభారత యూనియనుతో సహకారం చెయ్యాలి. ఇంతకూ బ్రిటిష్ ప్రణాళిక సూచించిన పద్ధతికి అంగీకరించడమే నయమని కొన్నాళ్ళకు జిన్నా గ్రహించవచ్చు."

బ్రిటిష్ కుట్రలు ఫలిస్తున్నవి

కాంగ్రెస్ లీగునాయకులు ఒకరిపై నొకరు ఎత్తులువేసుకుంటూ దేశవిభజనను తప్పనిసరిచేసి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వాంఛలకు దాసోహమనేస్థితికి వస్తున్నారు. వీరి విభేదాలను ఇహం సున్నితంగా బ్రిటన్ ఉపయోగించుకుంటున్నది. ప్రజాతంత్ర పద్ధతిని వదిలి పాకిస్తాన్ కావాలని జిన్నా అంటున్నాడు. ఇన్నాళ్ళూ తాము ఐక్యభారతం కావాలంటున్న కాంగ్రెస్‌నాయకులు, పాకిస్తాన్‌కు పైమెట్టుగా పంజాబు బెంగాలును విభజించాలంటున్నారు. అందులో అభిరుచి వీ రిద్దరికోరికనూ తీర్చినట్టు బ్రిటిష్ ప్రణాళిక వలలో ఇరుక్కోవాలని సామ్రాజ్యవాదులు అవార్డుపై అవార్డులిస్తున్నారు.

ఈ అంశంపై ఏ పత్రిక సంపాదకీయం చూస్తే బోధపడుతుంది. ఈ దుస్థితి పోయే

పోలీసు కాల్పులకు కాంగ్రెస్‌పార్టీ అసమ్మతి

వారి ఉద్దేశాన్ని సమర్థిస్తూ కమ్యూనిస్టుల ప్రకటన

బెంగాల్ అసెంబ్లీ చర్చ

కలకత్తా, ఏప్రిల్ 24

నేడు బెంగాల్ అసెంబ్లీ సమావేశంలో 'జమీందారీల రద్దు బిల్లు'ను సెలక్టు కమిటీకి పంపాలనే విషయము చర్చకు వచ్చింది. ఆ చర్చకు ప్రారంభంలో అసెంబ్లీ కాంగ్రెసు పార్టీవారు పోలీసులు తుపాకులు కాల్చి ఒకచోట ఒక వ్యక్తిని చంపిన విషయాన్ని చర్చకుతేవాలని కోరుతూ విరసన తీర్మానం ప్రతిపాదించారు. కాని, ఆ విషయం అత్యవసరం కాదన్న కారణంతో స్పీకరు తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి అంగీకరించలేదు. ఏ సంఘటన గురించి కాంగ్రెసువారు మాట్లాడుతున్నారో తెలియదంటూనే సుహ్రావర్దీ (ప్రధాని) దొంగలువేసి, ద్రావకాలు పోస్తూంటే పోలీసులు కాల్చడంలో తప్పులేదంటూ పోలీసు దౌర్జన్యాలను సమర్థించాడు. తర్వాత ఉపన్యాసాలు జరుగుతూన్నప్పుడు రెండు పార్టీలవారూ బల్లలమీద గుద్ది గందరగోళం చేశారు. దానిపై కాంగ్రెసు అసెంబ్లీపార్టీవారు నిరసన సూచకంగా సభలోంచి వెళ్ళిపోయారు. ప్రభుత్వం పోలీసు దౌర్జన్యాలను గురించి ఆలోచించనైనాఆలోచించడంలేదని, ప్రజాని అన్నీ ఎరిగివుండి యెరగనట్లు నటిస్తున్నదని, లీగ్ సభ్యులు ప్రతిపక్షంను అల్లరిపెడుతున్నారని అందుచేత తాము ఈ సభతో పాల్గొనజాలమని ప్రకటించి వెళ్ళిపోయారు.

కమ్యూనిస్టుసభ్యుల దృక్పథం

కాంగ్రెసు పార్టీవారితో కమ్యూనిస్టు సభ్యులు వెళ్ళిపోలేదు. ఆ వెళ్ళిపోవడంలో కాంగ్రెసుపార్టీ సభ్యులు చూపిన కారణం న్యాయమైనదేనని ప్రకటించి, జమీందారీ రద్దు బిల్లుపై తమ యభిప్రాయాలను తెలుపదానికే తాము వెళ్ళిపోలేదని ఉపన్యసించారు.

అందుపై సుహ్రావర్దీ అసెంబ్లీలో ప్రకటన చేస్తూ ఇలా చెప్పాడు:

"పోలీసు దౌర్జన్యాలు జరిగినట్లు తెలిసినప్పుడల్లా విచారణ చేయిస్తున్నాం. కాంగ్రెసువారు ఈ విధంగా వెళ్ళిపోవలసిన అవసరంలేదు. హిందువులను రెచ్చగొట్టే వుద్దేశంతో వారిపనిచేశారు. రెండోది జమీందారీలను రద్దుచేసి, రైత్వారీ పద్ధతిని నెలకొల్పాలనే దృష్టితో ప్రభుత్వం తెస్తూన్న బిల్లుపై తమఅభిప్రాయం చెప్పకుండా తప్పించుకొనేటందుకే ఈ తతంగం చేశారు. ఇదివరకు ఎన్నిమార్లు కాల్పులు జరగలేదు? ఎందరు చనిపోలేదు?"

తర్వాత బిల్లుపై చర్చ ప్రారంభమైంది. ప్రజాభిప్రాయం తీసుకొనడం పేరుతో కాలహరణం చేయడానికై కాంగ్రెస్‌పార్టీవారు తెచ్చిన సవరణ వోడిపోయింది. 16 గురు సభ్యులతోకూడిన సెలక్టు కమిటీకి బిల్లును పంపించడానికి సభ అమోదించింది.

దురంతాలు చేసిన పోలీసులపై కేసులు

కలకత్తా, ఏప్రిల్ 24

ఏప్రియలు 15 వ తేదీన హారిసన్ రోడ్డులో దుర్ఘటనలు జరిపినందుకై అరెస్టు చేయబడిన ఇద్దరు పాయదపోలీసులపై కేసును చీఫ్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటు విచారణ ప్రారంభించారు.

వారిని జామీనుమీద వదలడానికి విరాక

దేశాభిమాని పత్రిక అప్పీలు త్రోసివేశారు

మద్రాసు, ఏప్రిల్ 24

దేశాభిమాని (కేరళ కమ్యూనిస్టు దిన పత్రిక) సంపాదకులనుండి, మద్రాసు ప్రభుత్వం మండి మొత్తం 7 వేల రూపాయలు మద్రాస్ ప్రభుత్వం ధరావతు కోరుతూ చేసిన ఆజ్ఞపై పత్రికా సంపాదకులు హైకోర్టుకు అప్పీలు చేశారు. ఆ అప్పీలును న్యాయమూర్తులు నేడు త్రోసివేశారు.

మలబారులోని మాప్లాలు 1921 లో తిరుగుబాటుచేసి, బ్రిటిష సామ్రాజ్యవాదులను ప్రతిఘటించి పోరాడినదైర్యసాహసాలను ప్రజలు ఆదర్శంగాపెట్టుకోవాలని ఆపత్రిక వ్రాసింది. ఆ వ్యాసం దేశ శాంతికి భంగకరమనీ, మత కలహాలను రేపుతుందనీ చెబుతూ ప్రకాశం మంత్రివర్గం సంపాదకుని మండి 4 వేలు, 3 వేలు ముద్రాపకుని మండి ధరావతు కోరారు. అంతకు పూర్వం ఉన్న ధరావతును స్వాధీన పరచుకొన్నారు.

పంజాబు విద్యార్థులపై పోలీసు కాల్పులు

ఒకనిమరణం. మరొకరికి గాయాలు

లాహోరు, ఏప్రియల్, 25

సెనేట్‌హాల్‌ముందు ప్రదర్శనములు జరుపుతూన్న విద్యార్థులపై నేటి ఉదయం పంజాబు పోలీసులు తుపాకులు కాల్చారు. ఫలితంగా ఒక విద్యార్థి మరణించారు. వేరొకరు గాయపడ్డారు.

అస్సాంలో కాల్పులు

సిల్హట్, ఏప్రిల్ 24

అస్సాంలో సిల్హట్ సావర్ ఠాణాపై కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలంటూ నినాదాలు విచ్చుకొంటూ దాడిచేసిన ప్రజా సమూదాయంమీద పోలీసులు తుపాకులు కాల్చి అరుగురిని తీవ్రంగా గాయపరిచారు. వారిలో ఒకరు హాస్పిటలులో మరణించారు.

డిగాల్ కుట్రలను అరికట్టుటకు

కమ్యూనిస్టుల ఉద్యమం

పారిస్, ఏప్రియల్ 24

తన నియంతృత్వాధికారాన్ని స్థాపించడం కోసం డిగాల్, విదేశ సామ్రాజ్యవాదుల సహకారంతో తీవ్రప్రయత్నాలు చేస్తున్నాడు. "ప్రజా ఐక్యమం" అనే పేరుతో ఒకకొత్త పార్టీని స్థాపించాడు.

ఇతని కుట్రలను అరికట్టడానికి కార్మికులు, ప్రజాప్రభుత్వవాదులు ప్రదర్శనలను జరుపవలసిందని ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ పొలిటికల్ బ్యూరో, పారిసనుఎండరిని

ప్రజాశక్తి

1947 ఏప్రియల్ 26 : శనివారం

అఖిల భారత పత్రికా సంపాదకుల మహాసభ

అఖిలభారత పత్రికాసంపాదకుల మహాసభ 18, 19, 20 తేదీలలో శ్రీ దేవదాసు గాంధిగారి అధ్యక్షతన మద్రాసులో జరిగింది. మత పామరస్యాన్ని కాపాడటానికి పత్రికలు పాటుపడాలని గాంధీమహాత్ముడు సమావేశానికి సందేశం పంపించారు. ఇండియా ప్రభుత్వ పోలీసులు వల్లభాయి పటేలు కూడా సందేశం పంపుతూ పత్రికల పవిత్ర బాధ్యతను గురించి ఇలా చెప్పారు: "దేశంలో రాజకీయమార్పులు జరుగుతున్న ఈ గందరగోళ పరిస్థితులలో పత్రికలకు ప్రత్యేక విధి, పవిత్ర కర్తవ్యం వుంది. పత్రికలు హృదయపూర్వక సహకారంతోనే రాజకీయస్థిరత్వం, శాంతియుత పరిస్థితులను కాపాడటం, మంచి పౌర్యం ..." అని పటేలుగారు కోరారు.

సంపాదకుల సంఘం 1940లో ఏర్పడింది. దేశరక్షణచట్టం పేరుతో పౌరహక్కులకు అనేక ఆటంకాలు పెట్టబడుతున్న రోజులవి. ...

కౌలుదార్లను తొలగిస్తూ భూస్వాముల నోటీసు

బందరు, ఏప్రిల్ 20

బందరు తాలూకా రైతుసంఘ కార్యదర్శి ... రావుగారిలా వ్రాస్తున్నారు:

కౌలుదార్ల చట్టం వస్తుందనే కారణంతో బందరు షావుకార్లు బందరుతాలూకా గురిజేపల్లి గ్రామంలోని రైతులను బలవంతంగా భూములనుండి తొలగిస్తున్నారు. వీరు 60 ఏళ్ళనుండి ఆ భూములు సాగుచేస్తున్నారు. తాలూకాలో ఇతర గ్రామాల రైతులనుకూడ భూములనుండి తొలగిపొమ్మని బందరు భూస్వాములు నోటీసులు యిస్తున్నారు. ఈ భూస్వాములలో ఎవ్వరూ వ్యవసాయం చేసేవారు కాదు. గత సంవత్సరం సాగుచేసిన రైతులను భూస్వాములు భూములనుండి తొలగించకుండా ప్రభుత్వం వెంటనే చర్య తీసికోవాలి.

ఈ సందర్భంలో ఈనెల 16వ తేదీన శ్రీగుండాబత్తుల అంజనేయులుగారి అధ్యక్షతను బందరు తాలూకా రైతుసంఘ కార్యవర్గ సమావేశం పెంపుర్రులో జరిగింది. కౌలుదార్లకు భూములపై శాశ్వత హక్కులు కలిగించి, ... వంటను కొంచెంగా పంచుకొనే చట్టం చేయాలని కాంగ్రెసు మంత్రివర్గాన్ని కోరుతూ సమావేశంలో తీర్మానించారు.

...

రిజర్వు పోలీసుల దుష్టచర్యలు

దుట్టుమార్రు, ఏప్రిల్ 22

తిరువూరుతాలూకా దుట్టుమార్రు గ్రామం నుండి రిజర్వుపోలీసులు ఇంకా ఉపసంహరింపబడలేదు. వీరు స్థానిక పోలీసుస్టేషన్లో మకాంపెట్టి జమీందారు పంపే వంటకాలు ఆరగిస్తూ గ్రామంలో అపర్యంగా ప్రవర్తిస్తున్నారు.

వేళాపాళాలేకుండా కోడిపెట్టలనీ, గుడ్లనీ, పాలనీ, పెరుగునీ వండిపెట్టుకొని రాత్రింబవళ్ళు యిళ్ళవెంట తిరుగుతూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. సాయంత్రంపూట చెరువులో చేపలు పట్టుకుంటున్న వారిని బెదిరించి దౌర్జన్యంగా చేపలు లాక్కొస్తున్నారు. మంచినీళ్ళ బావివద్ద స్నానాలని మొదలెట్టి గంటలతరబడి జాగుచేస్తూ అసహ్యకరంగా ప్రవర్తిస్తున్నందున స్త్రీలు మంచినీరు తెచ్చుకోడానికి కూడా భయపడుతున్నారు.

ఈ పోలీసుల అండజూచుకొని జమీందారు దగ్గర లంచంపుచ్చుకొని గ్రామస్త్రీలను ప్రార్థనమిషతో ... రప్పించి నిర్బంధించిన ఫాస్తరు, అతని కొడుకు దేవిడ్ కాడుకూరలు ... ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

రిజర్వుపోలీసులు వుండగానే ప్రజలను వర్తిడిచేసి రాటిపేకతో మోసగించడానికి ...

గాజుల్లంక కాల్పులను నిరసించినందుకు అరెస్టులు

కోడూరు ఫిర్కాలో నడిరాత్రి సోదాలు

దివిసీమలో నడిరాత్రి సోదాలు

చల్లపల్లి జమీందారు కుట్రలు

సాముదాయక భూములమ్మడానికి

వింతప్రకటనలు-వపతిత్వ్యాఖ్యానాలు

...

కృష్ణాజిల్లాలో బియ్యం కరవు

రాజమండ్రి తాలూకా డిపోలలో బియ్యం లేదు

రేషన్లు దొరకక బీదల అవస్థ

సవరణ

2 వేల బస్తాల పంటను ప్రభుత్వం కాపాడాలి

ఏలూరు, ఏప్రిల్ 20

సాగుచేసే వారికే శాశ్వతపట్టా యివ్వాలి

నర్సాపురం తాలూకా రైతుల తీర్మానాలు

ఏటిలంకలు కాజేయడానికి ధనికుల సహకార సంఘాలు!

దివి తాలూకాలో భూస్వాముల కుట్రలు

సభ జరుగకుండా భూస్వామి దౌర్జన్యం

దున్నేవాడికే భూమి

గనిమానేజరుచేత కార్మికస్త్రీకి అవమానం

రాష్ట్రజిల్లుబండ్ల కార్మిక సమావేశం

12 వేల రూపాయల దొంగనోట్లు

దివితాలూకా మహిళా మహాసభ

ఏప్రిల్ 29న నాగాయిలంకలో

గుడివాడ తాలూకా మహిళా మహాసభ

ఏప్రిల్ 30న కురుమద్దాలిలో

భీమవరం తాలూకా రైతు ప్రతినిధుల సభ

అస్సాం పరిస్థితులు పరిష్కారం కాగలవు

లీగ్ - కాంగ్రెసు నాయకుల విశ్వాసం

షిల్లాంగ్, ఏప్రిల్ 24

అస్సాంలోని రిజర్వుభూముల్లోకి వలస వచ్చిన రైతులను తొలగించే సందర్భంలో లీగుకు - కాంగ్రెసుకు మధ్య సృష్టమైన తగాదాను పరిష్కరించుకొనడానికై బార్డొలాయ్ - సాదుల్లాలు సంప్రదింపులు జరుపుతున్నారు. నేటి సమావేశం అనంతరం ఉభయులూ కూడా సమస్య పరిష్కరించబడగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

సాదుల్లా రేపురాను ఢిల్లీలోని లీగ్ నాయకులను కలిసి సమాధానంకోసం ఎదురు చూస్తున్నారు.

అస్సాంలోని గోచరభూములకు బెంగాల్ నుండి రైతులు వలసరావడమూ, అస్సాంలో పెద్ద ఆందోళన జరగడమూ పాఠకులు ఎరిగివుండరు. ఈ విషయమై కాంగ్రెసు-లీగుల మధ్య ఇదివరకే ఒక సంధి కుదిరి 1938 కి పూర్వం వలస వచ్చినవారికి భూములు ఇవ్వడానికి, అనంతరం వచ్చిన వారిని పంపివేయడానికి నిర్ణయం జరిగింది.

కాని, ఈ హతభాగ్యులయిన రైతుల సమస్యలను చక్కబరచడానికి బదులు కాంగ్రెస్‌పై కక్షతీర్చుకొనేటందుకు లీగు వారిని ఉపయోగించుకొన సాగింది. ఈ వలస వచ్చినవారు అధికభాగం బెంగాలు రైతులే. జమీందార్ల, పెట్టుబడిదార్ల దోపిడీకి సర్వస్వం కోల్పోయి దేశాలుపట్టి పోతున్న ముస్లిం రైతాంగానికి బెంగాల్ లీగ్ ప్రభుత్వం చేత ఏవిధమైన రక్షణ ఇవ్వడానికి బదులు అస్సాం భూములకు పంపి వారిని వెళ్ళగొట్టగూడదని ప్రతిఘటించాలని లీగ్ ప్రారంభించింది.

ఇప్పుడు రెండుపార్టీలవారూ ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకొనేటందుకు సమావేశం జరిపారు.

'మాపై కాంగ్రెస్ ఒత్తిడి లేదు!'

లియాకతాలీఖానుకు బికనీరు రాజా జవాబు

ఆబూ, ఏప్రిల్ 24

కాంగ్రెస్ ఒత్తిడితో ఏకొద్ది సంస్థానాలో రాజ్యాంగసభలో చేరినవని లీగు కార్యదర్శి లియాకత్ అలీఖాన్ చేసిన ప్రకటనపై బికనీర్‌రాజా ఒక ప్రకటన చేశారు.

రాజ్యాంగసభలో తమకూ, దేశానికిలాభ ముంటుందని భావించి చేరామనీ కాంగ్రెసు తమపై ఒత్తిడి తేలేదని ఆయన అన్నారు. అధికార బ్రిటిష్ ప్రణాళికను సంస్థానాలు పూర్వమే అంగీకరించాయి అన్నారు.

"కేవలం ఏకొద్ది సంస్థానాలో రాజ్యాంగ సభలో చేరాయనడం సరికాదు. 9 కోట్ల 30 లక్షల సంస్థాన జనాభాలో దాదాపు 3 కోట్ల జనాభాగల ప్రముఖ సంస్థానాలు రాజ్యాంగ సభలో చేరనిర్ణయించాయి."

అసలు ఏ రంగుల సంస్థానాధిపతులు రాజ్యాంగ సభలో చేరినా, బయటవున్నా ఒకటే. ఈ సంస్థానాల అస్తిత్వమే భారత స్వతంత్రానికి పక్కలో బల్లెం. ఒక వర్గం రాజ్యాంగ సభలో చేరాలనడం, మరొకవర్గం వద్దనడం చూచి వీటిలో అభివృద్ధికర భావాలు ఉన్నవారున్నారని భావించరాదు. అసలెగల వారూ తమ నిరంకుశతను నిలబెట్టుకో చూస్తున్నవారే.

కొందరు తాము స్వతంత్రుల మయిపోదా మని అప్పుడే ప్రకటిస్తున్నారు. మరికొందరు రాజ్యాంగ సభలో చేరి తమ సంస్థానాలలోని నిరంకుశ ప్రభుత్వాలను నిలువుకుందామని చూస్తున్నారు. ఏమైనా సంస్థాన ప్రజావాహిని ఉద్యమించి నిరంకుశులను దింపి స్వతంత్ర భారతదేశ నిర్మాణానికి సోదర ప్రజలతో కలసి పనిచేస్తుంది.

ప్రధాన నిర్ణయమేదీ లేకుండా మాస్కో సమావేశం ముగిసింది

మిత్రరాజ్యాలకు ద్రోహంచేసి జర్మనీ ఆస్ట్రియాలను బలపరచడానికి బ్రిటన్, అమెరికాల ప్రయత్నం

మాస్కో, ఏప్రిల్ 24

జర్మనీ, ఆస్ట్రియా దేశాలతో శాంతి ఒడంబడిక నిర్ణయించడానికి ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికా, సోవియట్ విదేశాంగ మంత్రులు మార్చి పదవ తేదీన మాస్కోలో సమావేశం ప్రారంభించారు. ఈ వేళ రాత్రితో ఈ సమావేశంముగిసింది. వచ్చేసమావేశం నవంబరులో లండనులో జరపడానికి తీర్మానించారు.

సుమారు ఏడువారాలు సాగిన ఈ సమావేశంలో మొత్తం 44 సభలు జరిగాయనీ, వాటిలో నాలుగు రహస్య సమావేశాలనీ రాయిటర్ విలేఖరి లెక్కతేల్చారు.

రాత్రి జరిగిన సమావేశంలో ఆస్ట్రియా ఒడంబడిక విషయంలో అంగీకారం కుదరని అంశాలను గురించి ఆలోచించడానికి నాలుగు ప్రభుత్వాల ప్రతినిధులతో ఒక ప్రత్యేక కమీషన్‌ను నియమించాలని మాలొటావ్ చేసిన సూచన ఆమోదించబడింది. ఈ కమీషన్ వియన్నా నగరంలో సమావేశమవుతుంది.

ఆక్రమణ సేనలసమస్య

రాత్రి సమావేశంలో జర్మనీలోని ఆక్రమణసేనలను తగ్గించడం గురించి కూడా చర్చించారు. నాలుగుదేశాలు, సెప్టెంబరు మొదటితేదీనాటికి జర్మనీలో ఎంతెంత సేన ఉంచాలన్నది నిర్ణయించవలసిందిగా కంట్రోల్‌కౌన్సిలు అడగాలని తీర్మానించారు. జూన్ మొదటితేదీకి ఈ నిర్ణయాన్ని నలుగురు విదేశాంగ మంత్రులకూ అందజేయాలన్నారు.

జర్మనీని నిరాయుధం చేయడం గురించి అమెరికా విదేశాంగమంత్రి మార్షల్ పెట్టిన ప్రతిపాదన మీదా, ఆస్ట్రియాలోని జర్మన్ ఆస్తిని గురించీ మాలొటావ్ తన అభిప్రాయాన్ని మరొకసారి స్పష్టంచేశారు. మొదటివిషయంపై అమెరికా ప్రతిపాదన లోపభూయిష్టమన్నారు. నాజీ దురాక్రమణ తత్వానికంతటికీ మూలాధారమయిన జర్మన్ జమీనదారీలను, గుత్తవ్యాపార సంస్థలనూ పూర్తిగా నిర్మూలించాలన్న నిబంధన స్పష్టంగా లేకపోతే ఒడంబడిక అంతా నిష్ప్రయోజనం కాగలదని వివరించారు. ఈ సవరణను సూచించినంత మాత్రంచేత అమెరికా ప్రతిపాదనలోని మూలసూత్రాన్ని కూడా సోవియటు నిరాకరిస్తుందనే వ్యాఖ్యానంలో అర్థంలేదన్నారు.

ఆస్ట్రియాలోని జర్మన్ ఆస్తి

"ఆస్ట్రియా సమస్యపై ఒక ఒడంబడిక తప్పకుండా కుదుర్చుకోవాలన్న దృష్టితోనే సోవియటు ప్రతినిధివర్గం పనిచేసింది. ముఖ్యంగా ఆస్ట్రియాలోని జర్మనీ ఆస్తి విషయంలో సమాధానం కుదురుతుందనుకున్నాం కాని, ఈ విషయంలో పోట్సుడం నిర్ణయం ప్రకారం సోవియటుకు చెందవలసిన నష్ట పరిహారం చెందనీయకుండా అడ్డుకట్టే సూచనలను అమెరికా, తదితర ప్రతినిధులు చేశారు" అని మాలొటావ్ అన్నారు. తరువాత ఇలా అన్నారు.

"ఆస్ట్రియానుండి సోవియటు ఏలాంటి నష్టపరిహారం కోరడంలేదు. కాని, అక్కడి జర్మన్ ఆస్తిని నష్టపరిహారం కింద తీసుకోడానికి, పోట్సుడం నిర్ణయంప్రకారం హక్కుఉంది. బలవంతంగా జర్మన్లు స్వాధీనం చేసుకున్న ఆస్ట్రియా ఆస్తిని మినహాయించడానికి మేము సమ్మతమే. కాని, ఆస్ట్రియన్లు జర్మన్లకు అమ్మివేసిన ఆస్తిని జర్మన్ ఆస్తి కిందనే లెక్కకట్టాలి. ఆస్ట్రియాలోని జర్మన్ ఆస్తిలో ఎక్కువ భాగంగా వున్న ఇటువంటి దానికూడా జర్మన్లకు జడిసి అమ్ముకున్నారు అనే సాకుతో, మినహాయించాలని ఇతర ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. న్యాయంగా సోవియటుకు చెందవలసినదాన్ని ఈవిధంగా తప్పించాలనుకోవడం సోవియటు సహించదు.

అమెరికా కుయుక్తిని మాలొటావ్ ఖండించాడు

ఈ సమావేశంలో ఆస్ట్రియాను గురించి ఒడంబడిక కుదరకపోతే, ఆ సమస్యను, సెప్టెంబరులో జరిగే మిత్రరాజ్య మహాసభ ఎదుటపెట్టాలని అమెరికా మంత్రి విన్న సూచించారు. ఆ మహాసభలో తమ కీలుబొమ్మల సంఖ్యాబలంద్వారా, తమ కనుకూలమయిన నిర్ణయాలను చేయించుకోవాలని దీని అంతరార్థం. మాలొటావ్ ఈ సూచనను తీవ్రంగా ఖండించారు. ఆస్ట్రియా సమస్యను ఆ మహాసభ ఎదుట పెట్టవలసిన కారణాలు లేవన్నారు. మార్షల్ సూచనను నిరాకరించారు.

విన్నటి సమావేశంలో ఆయా దేశాల్లోని జర్మన్ యుద్ధఖైదీల నందరినీ, 1948 డిసెంబరు 31 నాటికి జర్మనీకి తిరిగి పంపివేయాలని అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు.

ప్రతినిధులకు స్టాలిన్ విందు

మాస్కో, ఏప్రిల్ 25

గతరాత్రి సమావేశం ముగిసిన తరువాత స్టాలిన్ ప్రతినిధివర్గాల్లో ముఖ్యులకు విందు చేశారు.

అమెరికామంత్రి మార్షల్, సనివారంగా ఈ వేళ ఉదయం అమెరికాకు బయలు దేరారు. అమెరికా చేరగానే ఒక ప్రకటన చేస్తానన్నారు.

ప్రధానమైన అంశాలపై అంగీకారం కుదరలేదు

మాస్కో సమావేశంలో ప్రధానమైన అంశాలపై దేనిమీదా అంగీకారంకుదరలేదు. ముఖ్యసమస్య అయిన జర్మన్ జమీందారీల, గుత్త వ్యాపారసంస్థల రద్దువిషయాన్ని బ్రిటన్ అమెరికాలు ఎలా ఉపేక్ష చేయదలచాయో మాలొటావ్ ఉపన్యాసం బయట పెట్టింది. పోట్సుడం నిర్ణయాలకు విరుద్ధంగా బ్రిటన్, అమెరికాలు జర్మనీలో తమ తమ ఆధీనమండలాలను కలిపి కట్టడంతగను, అది జర్మనీని చీలదీయడ మవుతుందని మాలొటావ్ ఖండించారు. దానిని మాసుకో వాలి అన్న అతని సూచనను బ్రిటన్, అమెరికాలు పూర్తిగ నిరాకరించాయి. రూర్ రాష్ట్రంపై నాలుగురాజ్యాల అధిపత్యం ఉండాలన్న మాలొటావ్ సూచనకూడా నిరాకరించాయి. సరిహద్దు నిర్ణయం విషయంలో మిత్రరాజ్యమైన పోలెండుకు అన్యాయం చేయ సమకట్టాయి. ఆ ప్రయత్నాన్ని మాలొటావ్ వ్యతిరేకించారు. ఈ విధంగా, ముఖ్యమైనసమస్యలపై, విచ్ఛిన్నకరమైన ధోరణిని బ్రిటన్, అమెరికాలు అనుసరించడమే ఈసమావేశం జయప్రదం కాకపోవడానికి కారణం.

సోవియట్ వ్యతిరేక కూటమి కూడదు

పారిస్‌లో వాలెస్ ప్రసంగం

పారిస్, ఏప్రిల్ 24

హెన్రీవాలెస్ ఈ వేళ పారిస్‌లో ఒక సభలో మాట్లాడారు. ప్రపంచంలోని శాంతి కాముకులందరినీ కూడదీయడానికి తాను చేస్తున్న కృషికి సరిమటి యూరప్‌లో చాలా సానుభూతి లభించిందన్నాడు.

"పెట్టుబడిదారీ సమాజానికీ, కమ్యూనిస్టు సమాజానికీ విభేదాలున్నమాట నిజమే కాని, ఈ రెండు సమాజాలకూ సామరస్యం కుదరడం అసంభవమనే వాదనను నేనంగీకరించను, అని అన్నాడు.

పోటీపడి, స్వేచ్ఛావ్యాపారం సాగించడం అమెరికాకు సహజ విధానం అన్నాడు. సోవియట్ దేశంలో జీవితావసర వస్తువులనే ఎక్కువగా ఉత్పత్తి చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఆ వస్తువుల ఉత్పత్తి సరిపడేటంతగా జరిగేవరకూ, నిర్బంధాలు ఉండక తప్పవని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు.

భూగోళకిర్యాచూస్తే, డార్డనెల్సు జలసంధి ద్వారా, మధ్యధరాసముద్రంలోకి మార్గం కోసం సోవియటు ప్రయత్నించడం సహజమన్నాడు.

"రష్యా, అమెరికాల మధ్య పర్ష యుద్ధంలో మిత్రరాజ్యాలుచేసినత్యాగాన్నంతా గంగపాలు చేస్తుంది," అన్నాడు.

సోవియటు వ్యతిరేకముఠాలు కూడదు

అమెరికా ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ వాలెస్ ఇలా అన్నాడు.

"అమెరికా ప్రభుత్వ ఉద్యోగుల్లో అనేక వాద రావాగలవారినందరినీ, కమ్యూనిస్టు లని సాకుచూపి, తొలగించడం డెమాక్రటిక్ పార్టీకి తలవంపులు తెస్తుంది.

"యూరప్ దేశాలన్నీ కలిసి యూరప్ దేశాల సమితిగా ఏర్పడడం నాకూ సమ్మతమే. కాని, ఆ పేరుతో ఈనాడు ప్రచారంచేస్తున్న వారంతా సోవియటుకు వ్యతిరేకంగా ఒక కూటమిని తయారుచేయడమే ఆశయంగా పెట్టుకున్నారు. అది ఎంతమాత్రం తగదు.

"గ్రీసు టర్కీల విషయంలోనూ, పడమటి ఆసియా విషయంలోనూ అమెరికా అవలంబిస్తున్న విధానం పూర్తిగా సామ్రాజ్య వాద విధానం. ఇదంతా, పడమటి ఆసియా నూనె పరిశ్రమలపై పెత్తనం సంపాదించడంకోసమే జరుగుతూంది," అన్నాడు.

తూర్పు యూరప్‌లోనూ, ఇరాన్ విషయంలోనూ సోవియటు అనుసరిస్తున్న విధానం కూడా సామ్రాజ్యవాదమే అని వాలెస్ వ్యాఖ్యానించాడు. ఈ రెండిటికీ పోటీ హద్దు మీరి పోతే ప్రమాదం తప్పదన్నాడు.

అమెరికాలో ఆర్థికసంక్షోభం తప్పదు

మరొకసభలో ఉపన్యసిస్తూ అమెరికా చరిత్రలో ఇదివరకు ఎరుగనంతటి తీవ్రమయిన ఆర్థికసంక్షోభం కొద్ది సంవత్సరాల్లోనే తప్ప దని వాలెస్ అన్నాడు. ముందుగానే జాగ్రత్తపడకపోతే దాని దుష్ఫలితాలు ప్రపంచమంతటా కనపిస్తాయన్నాడు.

సోవియటు ప్రభుత్వం పరమాణుశక్తిని, నిర్మాణాత్మకంగా ఉపయోగించి సైబీరియాను చాల అభివృద్ధిపరుస్తుంది అన్నాడు.

కాలత్‌నవాబు దురాశ

క్వెట్టా, ఏప్రియల్ 24

సంస్థానాధిపతులు అట్లీ ప్రకటనతర్వాత ఒక్కొక్కరే, తమకు స్వతంత్రం వచ్చేసిందని ప్రకటనలు చేయసాగారు. ఇక కాలత్ (బెలూచిస్థాన్) సంస్థానాధిపతి క్వెట్టా, జోయబ్, నశీరుబాద్, పిషాన్ జిల్లాలనుకూడా తన రాజ్యంలో కలిపివేయవలెనని ప్రకటించారు.

ఇందుపై జిర్గాలో ఈ జిల్లాలలోని సర్దారులు కొందరు సమావేశమై ఈ విషయంలో జనాభిప్రాయం సలహా తీసుకోవలసిందిగా తీర్మానించారు.

కాని ఈసర్దారులుకూడ ప్రజాప్రతినిధులు కారని మనం మరచిపోరాదు. సంస్థానాధిపతులకు స్వతంత్రం ఉంది అని మొన్న లియాకతాలీఖాన్ ప్రకటన చేసిన తర్వాత ఇన్నా సలహా ఎలా ఉంటుందో అనే అనుమానానికి తావున్నది.

పోస్టలు కార్మికులకు ఒకే యూనియన్ ఉండాలి

అప్పుడే వారి కోర్కెలు ఫలించగలవని దార్వీ

బొంబాయి, ఏప్రిల్ 24

అఖిలభారత పోస్టుమన్, లోయర్‌గ్రేడ్ స్టాఫ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి. జి. దార్వీ నేడొక పత్రికా ప్రతినిధుల సభలో మాట్లాడుతూ ఇలా చెప్పారు:

"కార్మికుల కోర్కెలను సాధించాలంటేను, పోస్టలు శాఖను సక్రమపద్ధతిగా నడిపించడంలో జాతీయ ప్రభుత్వానికి తోడ్పడాలంటేను పోస్టలు కార్మికులందరూ ఒకే యూనియనులో ఏకం కావలసివుంది. ఆ విధంగా ఏకం అయితేనే కార్మికుల మంచి జీవనానికి ఉపాధి ఏర్పడుతుంది."

జీతాలవిషయంలో భారత ప్రభుత్వం తమ కొన్న దృక్పథాన్ని విమర్శించి జాతీయ నాయకుల హామీలమీదనే, వారు సమ్మె మానారని, జూలైలో నాగపూరులో జరగబోయే మహాసభలో ఆ హామీలసంగతి చర్చించి అవసరమైన కార్యవిధానం నిర్ణయించబడుతుందని చెప్పారు.

జీతాలకమీషన్ రిపోర్టును ప్రకటించి, పోస్టలుద్యోగుల దృక్పథాన్ని కూడా తెలుసుకొని, ఆతర్వాత దానిని ప్రభుత్వం ఆమోదించడం ఉచితమని చెప్పారు.

సమ్మెకాలంలో జీతాల విషయమై, ఉద్యోగాలనుండి తొలగించి శిక్షించుటందే విషయమై అధికారులిచ్చిన వాగ్దానాలు నెరవేర్చక పోవడం పోస్టలుకార్మికులలో చాలా అసంతృప్తి కలిగించిందన్నారు.

బర్మా కార్యదర్శిశాఖ రద్దుచేయాలి

బర్మాపత్రికల పట్టుదల

రంగూన్, ఏప్రిల్ 24

బర్మాకార్యదర్శి కార్యాలయాన్ని రద్దు చేయాలని నేడు బర్మాపత్రికలు తీవ్రప్రచారం ప్రారంభించాయి.

బర్మాపోలీసు, సివిల్ సర్వీసులన్నీ అప్పుడే బర్మీయుల చేతులలోకి వచ్చేశాయనీ, అధికారం చిక్కులులేకుండా చేతిలోకి తీసుకొనేటందుకు తాత్కాలిక ప్రభుత్వం ప్లానులు వేస్తూందనీ, ఇంకా ఈ కార్యదర్శి కార్యాలయం వుండవలసిన పనేలేదనీ 'రంగూన్ మిర్రర్' వ్రాసింది.

రహస్యసంస్థ సభ్యులు పోలెండు ప్రభుత్వానికి లొంగిపోతున్నారు

వార్సా, ఏప్రిల్ 24

పోలెండు ప్రజా ప్రభుత్వంపై దెబ్బతీయడానికి కొంతమంది విద్రోహులు రహస్య సంస్థలను నడుపుతున్నారు. ఇటీవలం ఒక పోలెండు మంత్రిని హత్యచేయించారు. ఈ విద్రోహసంస్థలపై పోలెండు ప్రభుత్వం పెద్ద ఎత్తున దాడి ప్రారంభించింది. ఈనెల 25వ తేదీలోగా లొంగిపోయి, పట్టుబడిన వారిని ఉదారంగా చూస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రహస్య సంస్థల సభ్యులు ఇప్పటికి 46 వేలమంది ప్రభుత్వానికి లొంగిపోయారు.

Edited, Printed & [illegible]

END OF ISSUE